## SECTION A

**Q1.** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

(సమాధానం 150 పదాలకు మించరాదు) : *10×5=50*

(a) ఆంధ్రము, తెలుగు, తెనుగు పదవ్యుత్పత్తులలోని హేతుబద్ధతను చర్చించండి. *10*

(b) రాయలసీమ మాండలికపు ప్రత్యేకతను గురించి రాయండి. *10*

(c) జాతీయాలు, పలుకుబళ్లు, నుడికారాలు అనువదించటంలో ఎదురయ్యే సమస్యలు తెలుపండి. *10*

(d) పారిభాషిక పదకల్పనలో ఎదురయ్యే సమస్యలను గురించి రాయండి. *10*

(e) తెలుగు బాష ఆధునీకరణలో T.V. ల పాత్రను వివరించండి. *10*

**Q2.** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :

(a) తెలుగు బాషపై సంస్కృత బాషా ప్రబావాన్ని విశ్లేషించండి. *20*

(b) వాక్యంలో ఉండవలసిన ప్రధానాంగాలేమిటో పేర్కొని, కర్మణి వాక్యాలు తెలుగు బాషకు సహజమోకాదో చర్చించండి. *20*

(c) ఉత్తరాంధ్ర మాండలికాన్ని చర్చించండి. *10*

**Q3.** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :

(a) తెలుగు బాషలోని ధ్వని పరిణామ రీతుల్ని వివరించండి. *20*

(b) తెలుగు వ్యావహారిక బాషా పరిణామాన్ని ప్రాచీన సాహిత్య బాషతో పోల్చి నిరూపించండి. *20*

(c) తెలుగు బాష ఆధునీకరణలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్ర. *10*

**Q4.** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :

(a) 'తెలుగు బాష మధ్యద్రావిడ బాషాకుటుంబానికి చెందినది' – నిరూపించండి. *20*

(b) అనువాద పద్ధతులను గురించి రాయండి. *20*

(c) తెలుగు బాష ఆధునీకరణలో బాషా ఉద్యమాల పాత్రను తెలుపండి. *10*

## SECTION B

**Q5.** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

(సమాధానం 150 పదాలకు మించరాదు) : *10×5=50*

(a) 'నన్నయశైలికి నమూనాలు ప్రాజ్నన్నయయుగ సాహిత్యంలో కనిపిస్తాయి' – చర్చించండి. *10*

(b) శివకవియుగంలోని శతికాలను పరిచయం చేయండి. *10*

(c) శ్రీనాధుని చాటువుల వల్ల తెలుస్తున్న అతని జీవితాన్ని వివరించండి. *10*

(d) అన్నమయ్య భావుకతాశక్తిని తెలుపండి. *10*

(e) మినీ కవిత్వాన్ని గురించి రాయండి. *10*

**Q6.** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :

(a) తిక్కన రసాభ్యుచిత బంధాన్ని గురించి రాయండి. *20*

(b) దక్షిణాంధ్ర యుగ సాహిత్య విశిష్టతను గురించి రాయండి. *20*

(c) గురజాడ కవిత్వంలోని అభ్యుదయ దృక్పథాన్ని సమీక్షించండి. *10*

**Q7.** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :

(a) స్త్రీవాద సాహిత్యాన్ని గురించి రాయండి. *20*

(b) 'జానపద వీరగాథ' – లక్షణాలను పేర్కొని, తెలుగులోని వీరగాథలను గురించి రాయండి. *20*

(c) భారతరచనకు నన్నయను ప్రేరేపించిన సామాజిక చారిత్రక అంశాలు తెలుపండి. *10*

**Q8.** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :

(a) ఆముక్త మాల్యద కావ్యంలోని జనజీవనాన్ని విశ్లేషించండి. *20*

(b) ఎర్రన పేరిట ఒక సాహిత్యయుగము అవసరమా ? చర్చించండి. *20*

(c) నేటి కాలంలో కథారచన వ్యాప్తికి గల కారణాలను వివరించండి. *10*